క్లుప్తంగా

రంగశాయి రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న హైకోర్టు జడ్జి జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా

త్రిపురారం : నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగశాయి రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎడవెల్లి రాజశేఖర్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలు తుమ్మడంలో రంగశాయి రెడ్డి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి కేశవ రెడ్డి, మేరెడ్డి వెంకట్ రెడ్డి, రాహుల్, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎడవెల్లి వల్లపురెడ్డి, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ముంగి శివ మారయ్య, కొండా శ్రీనివాస్ రెడ్డి, సీతరాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు వికలాంగుల సమావేశం

త్రిపురారం : మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉదయం 11గంటలకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు షేక్ ఖాసి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న వికలాంగులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి తీసుకోవాలని చర్యలపై వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్న యాదవ్ హాజరై మాట్లాడతారని పేర్కొన్నారు

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి



ఏఎస్పీకి జ్ఞాపిక అందజేస్తున్న ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకొని క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని ఏఎస్పీ మౌనిక అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లిలోని సాగర్ రోడ్డులో గల ఐ ప్లే విజర్డ్ ఇంటలిజెంట్ పాఠశాల ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో ఏఎస్పీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగేశ్వర్‌రావు, సీఐ ధనుంజయ, కరెస్పాండెంట్ సౌమ్యశ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక

హాలియా : పట్టణంలోని శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం హాలియా పట్టణంలోని విశ్రాంత అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో దేవస్థాన కమిటీని ఎన్నుకున్నారు. శ్రీ పార్వతీ సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన అధ్యక్షుడిగా చెరుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా వజ్ర వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బందిలి సైదులు, బొల్లెపల్లి శేఖర రాజు, లెంకల నవీన్‌రెడ్డి, కోశాధికారిగా సముద్రాల అరవింద్, గౌరవ అధ్యక్షులుగా మజ్జా శ్రీహరి, కుక్కడపు రమేష్, మంద నర్సిరెడ్డి, పిల్లి తిరుపతయ్య, రమేష్, గౌరవ సలహాదారు పిట్టల శంకర్, కార్యదర్శులుగా జంపాల అనంతయ్య, పీత వెంకటేశ్వరరాజు, సహాయ కార్యదర్శులుగా బైరు యాదగిరిగౌడ్, బండి రమేష్, న్యాయ సలహాదారుగా శేఖర్‌తో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

ముదిమాణిక్యం, చిట్యాలలో డిజిటల్ సర్వే

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం, చిట్యాల గ్రామాలు డిజిటల్ సర్వేకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికయ్యాయని ఆర్ఐ శ్యాం తెలిపారు. శుక్రవారం ఆయా గ్రామాలను సందర్శించి డిజిటల్ సంతకాలు లేని పట్టెదారులకు డిజిటలైజేషన్ కానీ 330 మంది ఖాతాదారులున్నారన్నారు. సాదాబైనామాలను డిజిటల్ కాని వారు పట్టదారులు వెంటనే డిజిటల్ చేయించుకోవాలన్నారు. అదే విధంగా తండ్రి చనిపోయాడని, కుటుంబ సభ్యుల పేరుతో భూములు ఎక్కలేదని ఆర్ఐకి వివరించారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ముదిమాణిక్యం, చిట్యాల గ్రామాలతో పాటు అన్ని గ్రామాలను సందర్శించి పైలట్ కింద తీసుకున్నట్లు తెలిపారు.

వ్యవసాయాభివృద్ధికి నిధులు పెంచాలి

వేములపల్లి : కేంద్ర బడ్జెట్‌లో వ్యసాయాభివృద్ధికి నిధులు పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పాల్వాయి రాంరెడ్డిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి అప్పులను రెట్టింపు చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో రొండి శ్రీనివాస్, పుట్టల సైదులు, సైదులు, విష్ణు, పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- బోర్డులకే పరిమితం
- పైపులు నాటడంతోనే సరి
- అనువుగాని స్థలాల ఎంపిక
- వినియోగంలోని తేవాలని కోరుతున్న క్రీడాకారులు



ఆమలూరులో వాగులో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం బోర్డు



పిట్టలగూడెం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బోర్డు

గుర్రంపోడు : గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో పోత్సహించేందుకు ప్రతి గ్రామంలో తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్మాణాలు కేవలం బోర్డులకే పరిమితమైనాయి. 2021లో గత ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలకు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. శారీరకధారుఢ్యం, మానసికోల్లాసంకు, క్రీడా నైపుణ్యాలు వెలికితీసేందుకు దోహదపడేలా క్రీడా ప్రాంగణాలు నిర్మించాలి. కాగా క్రీడా ప్రాంగణాలకు స్థలాల ఎంపిక ప్రధాన సమస్యగా మారింది. ఒక ఎకరం స్థలం ఎంపిక చేయాల్సి ఉండగా కనీసం పావు ఎకరం కూడ లేక ,అనువైన ప్రభుత్వ స్థలాలు దొరకక ఎక్కడపడితే అక్కడ ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో గ్రామ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్‌కు అన్ని పథకాలు ప్రారంభం జరిగినట్లు చూపించాల్సి ఉండటంతో హడావుడిగా అనువుగాని చోట్ల స్థలాల ఎంపిక చేసి బోర్డులను పాతించి దులిపేసుకున్నారు. అప్పటి కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి పరికరాలను కొనుగోలు చేసి సరఫరా చేసిన నాలుగు పరికరాలను మాత్రమే పాతించడం జరిగింది. ఆ తర్వాత ఉపాధిహామీ నిధులతో రూ.87వేల అంచనాలతో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని రావాల్సి ఉండగా వీటిపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో అంతటితో నిలిచిపోయింది. సరఫరా చేసిన వాటిలో వాలీబాల్, హై జంప్, లాంగ్ జంప్, పుష్‌బాల్ పరికరాలు అరకొరగానే ఏర్పాటు చేశారు. క్రికెట్ కిట్లు , టీ షర్టులు సరఫరా జరిగినా అవి మచ్చుకు కూడ కనిపించడం లేదు.

స్థలాల కొరతే ప్రధాన సమస్య

క్రీడా ప్రాంగణాలకు కనీసం ఎకరం స్థలంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించాలని ప్రతిపాదించారు. కానీ గ్రామాల్లో స్థలం కొరతతో పది గుంటలు కూడా లేని చోట్లాలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టారు. ప్రాంగణాల వ్యయాన్ని ఉపాధిహామీ నిధుల నుంచి కేటాయించాల్సి ఉండగా పరికరాలు నాణ్యత లేకపోవడం, స్థలాల ఎంపిక సక్రమంగా లేక ఉపాధి నిధులను వీటిని మంజూరు చేయలేదు. దీంతో మండలంలో 37 గ్రామ పంచాయితీలకుగాను అన్ని చోట్ల క్రీడా ప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసినా గుర్రంపోడు, కాల్వపల్లి గ్రామాల్లో మాత్రమే ఉపాధి నిధులను ఒక్కోటి రూ.50 వేల వరకు ఖర్చు చేసి పూర్తిగా వినియోగంలోకి తెచ్చారు. కొన్ని గ్రామాల్లో గ్రామానికి దూరంగా క్రీడా ప్రాంగణాల స్థలాల ఎంపిక చేశారు.

వినియోగంలోకి తేవాలి



క్రీడా ప్రాంగణాల్లో సరైన ఏర్పాట్లు లేవు. అరకొర పరికరాలతో నిరుపయోగంగా ఉన్నాయి. ఎస్సై, కానిస్టేబుల్ లాంటి ఉద్యోగాలకు పోటీ పడేవారికి ఉపయోగ పడేలా క్రీడా పరికరాలు లేవు. అధికారులు సరిపడా నిధులు కేటాయించి పూర్తి స్థాయిలో క్రీడా ప్రాంగణాలను వినియోగంలోకి తేవాలి. గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసేలా క్రీడా ప్రాంగణాలు ఉండాలి.

– తెలుకుంట్ల రవికుమార్, క్రీడాకారుడు

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జిలు

దేవరకొండ : విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని దేవరకొండ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కేవీఎస్ హరీష్‌బాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని వారు తనిఖీ చేశారు. అనంతరం వసతిగృహంలోని తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో భోజనం ఏం అందిస్తున్నారు. భోజనం ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ శేఖర్‌రెడ్డి, సరిత, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం రుణాలు వసూలు చేయాలి



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్

మిర్యాలగూడ టౌన్ : రుణాలను 15వ తేదీ లోపు వందశాతం వసూలు చేయాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ కోరారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మెప్మా ఎస్ఎల్ఎఫ్, రిసోర్స్ పర్సన్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో ఎస్ఎల్ఎఫ్ నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని, ఆ లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. అదే విధంగా మున్సిపాలిటీలో స్త్రీ నిధి కింద తీసుకున్న రుణాలు కేవలం 59శాతం మాత్రమే వసూలు అయిందని, ఫిబ్రవరి 15వ తేదీలోగా పూర్తిస్థాయిలో రికవరీ చేయాలని, లేకుంటే ఆ సంఘాలపై తగు చర్యలను తీసుకోనున్నట్లు తెలిపారు. స్త్రీనిధి రుణాల రికవరీపై ఇప్పటికే నల్లగొండలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంఘాల బలోపేతంతో పాటు స్త్రీ నిధి రుణాల రికరవరీపై ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఈ సమావేశంలో మెప్మా టీఎంసీ పోతేపాక బక్కయ్య, స్త్రీ నిధి మేనేజర్ సుధాకర్, సీఓ వెంకటేశ్వర్లు, సతీష్‌తో పాటు పలువురు ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా పౌరహక్కు చట్టాలు అమలు



మిర్యాలగూడటౌన్ : మాట్లాడుతున్న తహసీల్దార్



అడవిదేవుపల్లి : పౌరహక్కుల దినోత్సవంలో పాల్గొన్న అధికారులు

మిర్యాలగూడ టౌన్ : ప్రజలను రక్షించడానికి ప్రభుత్వాలు పౌరహక్కు చట్టాలు పకడ్బందీగా అమలు చేస్తున్నాయని తహసీల్దార్ హరిబాబు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తుంగపాడులో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సాంప్రదాయకంగా వివక్షకు గురవుతున్న సముహాలపై న్యాయమైన చికిత్సను నిర్ధారించడానికి ప్రభుత్వాలు పౌర హక్కు చట్టాలను తీసుకవచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణలతో పాటు పలువురు గ్రామస్తులు తదితరులున్నారు.

మొల్కచర్లలో పౌర హక్కుల దినోత్సవం

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్లలో శుక్రవారం నిర్వహించిన పౌర హక్కుల సమావేశంలో ఆర్ఐ శ్యాం, ఎస్ఐ శేఖర్‌లు పౌర హక్కుల గురించి వివరించారు. స్థానికులు గ్రామానికి బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని, ఉదయం రెండు టిప్పు, సాయంత్రం రెండు టీప్పులు నడిపించే విధంగా చూడాలని, గతంలో హైదరాబాద్ నుంచి డొక్కలబావి వరకు బస్సు సౌకర్యం ఉన్నదని, దానిని బాల్నేపల్లికి గానీ మొల్కచర్లకు గాని నడిపించే విధంగా చూడాలని అధికారులకు వివరించారు. అదే విధంగా గ్రామానికి సీటి వసతిని కూడా కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వామిలతో పాటు స్థానికులు తదితరులున్నారు.

మహార్యాలీని విజయవంతం చేయండి

మిర్యాలగూడ : రాష్ట్రంలో ఉన్నత విద్యా మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహార్యాలీని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఫీజు బకాయిల గురించి ప్రభుత్వ పెద్దలతో సంప్రదించి, నాయకులను, అధికారులను పలురకాలుగా విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. కళాశాలల బంద్ ప్రకటించి నిరసన వ్యక్తం చేసిన తరుణంలో డిప్యూటీ సీఎం, ప్రభుత్వ అధికారుల సూచనల మేరకు బంద్‌ను ఉపసంహరించుకుకున్నామన్నారు. ఫీజు బకాయిలను కేవలం 25శాతం యాజమాన్యాలకే చెల్లించి 75శాతం యాజమాన్యాలకు చెల్లించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో మూడు సంవత్సరాల ఫీజు బకాయిలు పేరుకపోవడంతో యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో కళాశాలను నిర్వహించలేక చతికిలపడుతున్నా ప్రభుత్వం కనుకరించడం లేదన్నారు. విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్‌ను అయోమయంలో ఉంచి రాష్ట్రంలో ఉన్నత విద్యామనుగడను ప్రశ్నార్థకం చేస్తూ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహార్యాలీని ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో యాద రామకృష్ణ, శ్రీధర్ రావు, పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

లెప్రసీని తొలి దశలోనే నిర్మూలించొచ్చు



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థినులు

మిర్యాలగూడ : లెప్రసీని తొలి దశలోనే గుర్తిస్తే నిర్మూలించవచ్చని డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలోని విద్యార్థినులకు లెప్రసీ వ్యాధిపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. లెప్రసీ వ్యాధి మైకో బ్యాక్టీరియం ద్వారా సోకుతుందన్నారు. లెప్రసీ సోకిన వారు దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్తే ఉచితంగా పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ స్వరూప, వైస్ ప్రిన్సిపాల్ అరుణ, సిబ్బంది వరమ్మ, మహేందర్‌రెడ్డి, వెంకన్న, పాల్గొన్నారు.

రైస్ మిల్లు నిర్మించొద్దని గ్రామస్తుల తీర్మానం



ఉట్లపల్లి గ్రామసభలో పాల్గొన్న ప్రజలు

మిర్యాలగూడ : ప్రజలకు హాని కలిగించే విధంగా చేపడుతున్న రైస్ మిల్లు నిర్మించొద్దని శుక్రవారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు తీర్మానించారు. మండలంలోని ఉట్లపల్లి గ్రామం పరిధిలో ప్రజల, గ్రామపంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న రైస్ మిల్లును వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. మోడ్రన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న మిల్లుతో పంట పొలాలతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. గ్రామస్తుల, కాలుష్య నియంత్రణ అధికారుల సమక్షంలో నిజ నిర్ధారణ చేసిన తరువాతనే మిల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు కొణకంచి చంద్రశేఖర్, అడ్వకేట్ మన్నెం మనోహర్‌రెడ్డి, తూడి రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా అమ్మితే కఠిన చర్యలు



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సీఐ కల్పన

త్రిపురారం : గ్రామాలు, తండాల్లో నాటు సారా కాసినా, నిల్వ చేసినా, అమ్మినా, నల్లబెల్లం రవాణ చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హాలియా ఎక్సైజ్ సీఐ కల్పన హెచ్చరించారు. శుక్రవారం త్రిపురారం మండలంలోని పలు తండాలో హాలియా సర్కిల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్యా తండాలో సారాయితో పట్టుబడ్డ ధనావత్ బుల్లిపై సారా కేసు నమోదు చేసి నాలుగు రోజుల పాటు రిమాండ్ చేసి నల్లగొండ జైలుకు తరలించనున్నట్లు తెలిపారు. అనంతరం లోక్యా తండాలో గుడుంబా దాని దుష్ప్రయోజనాలపై తండావాసులకు అవగాన కల్పించారు. ఎక్సైజ్ సీఐ కల్పన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని గుడుంబా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చేపట్టిన నెల రోజుల ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డీసీ, ఈఎస్‌ల ఆదేశానుసారం హాలియా సర్కిల్ అబ్కారి శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఐ జెక్క రాంబాబు, సంపత్ కుమార్, శ్రీను, వసంత, జహంగీర్, రహీం పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి



ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

దేవరకొండ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్లా వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేవరకొండ మున్సిపల్ ఏఈ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముప్పై ఏళ్లుగా మున్సిపాలిటీని నమ్ముకొని పని చేస్తున్న కార్మికులను ఇబ్బందులకు గురిచేయొద్దన్నారు. తక్షణమే కార్మికుల సమస్యలు ఈనెల 5వ తేదీ లోగా పరిష్కరించకపోతే సమ్మెబాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తారమ్మ, ఏసు, రాజేష్, ఏసోబు, సక్రునాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ 42శాతం పెంచకుంటే యుద్ధమే

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీల రిజర్వేషన్ 42శాతం పెంచకుంటే యుద్ధమేనని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మా జ్యోతిరావ్ పూలే (బీసీ) భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటపై కట్టుబడి ఉంటే బీసీల 42శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరీని ప్రకటించాలన్నారు. ప్రభుత్వం స్పష్టమైన వైఖరీని ప్రకటించకపోవడంతో బీసీలు ఆయోమంలో ఉన్నారాన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘాల నాయకులు దాసరాజు జయరాజు, సిద్ధంరాజు, అంజి గౌడ్, గంగాధర్, భాస్కర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

'హలో బీసీ-చలో వరంగల్' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి : 'హలో బీసీ-చలో వరంగల్' పోస్టర్‌ను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ఐక్యతే బలమని, రాజకీయంగా బీసీలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు తోటపల్లి కిరణ్‌కుమార్, వెలిమినేటి సాయి, మేకల శ్రీనివాస్‌యాదవ్, కుంభం శ్రీనివాస్‌గౌడ్, మోర వెంకటయ్య, మాద్గుల యాదగిరి, కాంశెట్టి సైదయ్య, వరికుప్పల శ్రీను, వెంకటయ్య, బొడిగె శంకర్‌గౌడ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

హాలియా : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గ్రామీణ ప్రాంతాల నుంచి పేదలు ఎక్కువగా వస్తారని వారికి సరైన వైద్య సేవలందించాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఓ, ప్రోగ్రాం ఆఫీసర్లు, ఫార్మసీ సూపర్ వైజర్లు, ప్యారామీటర్స్ ఎంఎల్‌హెచ్‌పీలకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలను మెరుగు పర్చాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి తమ పనితీరును మెరుగు పర్చుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య సిబ్బందికి నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు. పీహెచ్‌సీల్లో అత్యవసర జనరల్ మందులను అందుబాటులో ఉంచాలని ఫార్మసి స్టులను ఆదేశించారు. కార్యక్రమంలో మెడిక్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, సీహెచ్ఓ తావునాయక్, పీహెచ్ఎన్ లూర్దుమేరి, సూపర్ వైజర్లు వెంకటేశ్వర్లు, తబిత, ఫీల్డ్ సిబ్బంది సైదులు, దయాసాగర్, జావిద్, సీనియర్ అసిస్టెంట్ మొహమ్మద్, సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన సత్యనారాయణ'



సత్యనారాయణను సన్మానిస్తున్న ఎంఈఓ రాములు

పెద్దవూర : స్పెషన్ టీచర్‌గా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఎదిగి గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా రిటైర్ అవుతున్న చిలువేరు సత్యనారాయణ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. మండలంలోని పులిచర్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో జీహెచ్‌ఎం చిలువేరు సత్యనారాయణ ఉద్యోగ విరమణ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 35ఏళ్ల సర్వీసులో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన సత్యనారాయణను శాలువాలు, పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, నాయకులు ఇరుమాది పాపిరెడ్డి, నజీముద్దీన్, వెంకట్‌రెడ్డి, ఎస్‌కే రహీంపాషా, అబ్బాస్ అలీ, శైలేష్, కోటేష్, ఏడుకొండలు, శివప్రసాద్, రియాజ్, కర్ణాకర్‌రెడ్డి, హైమావతి పాల్గొన్నారు.

క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి

పెద్దవూర : జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ×మిషన్ పరివర్తన్-యువతేజం☆ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న మండల స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ టీం పేర్లను ఫిబ్రవరి రెండో తేదీలోపు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించుకోవాలని ఎస్ఐ పి.వీరబాబు పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన టీంలను డివిజన్ స్థాయికి పంపనున్నట్లు, డివిజన్ స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో పాల్గొంటారని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ రూ.2500, తృతీయ రూ.1500ల నగదు బహుమతిని అందించున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 3న కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ వీరశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగత యువకులు తమ జట్టు వివరాలను ఈనెల 2న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని డివిజన్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువత అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌రను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ వరలక్ష్మి

అడవిదేవులపల్లి : విద్యార్థుల ఉన్నతికీ అందరం కష్టపడాలని ఎంఈఓ వరలక్ష్మి అన్నారు. శుక్రవారం అడవిదేవులపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన క్యాలెండర్‌ను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగునాయక్, కుర్ర శ్రీనునాయక్, లోక్యానాయక్, విద్యాచందర్‌నాయక్, సూర్యకాంతం, శ్రీనయ్య, శ్రీనివాస్, అనిరుద్దున్, రాజ్యలక్ష్మి, అరుణ, మునేశ్వరీ, శ్రీశైలంలతో పాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు నివాళి



గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ప్రజా యుద్ధ నౌక గద్దర్ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించడని సామాజిక కార్యకర్త డాక్టర్ రాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ముండ్లగిరి కాంతయ్యలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని టాకా రోడ్డులో ప్రజా యుద్ధనౌక గద్దర్ 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్‌కు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, నాయకులు ఎలిజాల ఏడుకొండలు, నాగటి గిరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.